# ఆరంజ్యోతి

వసిష్ఠుని భార్యా అరుంధతి, ఆమె అనార్యస్త్రీ మాలెత అట్లా అని ఆర్యులన్నారుగానీ, అప్పటికి ఆనార్యులలో వర్ణ భేదంలేదు. ఆమెను వసిష్ఠుడు పెళ్లాడాడు కానియెప్పుడూ పని, మీద వెళ్తూ వుండేవాడు లీడల్సకి సలహాదారు ధర్మపథం చెప్పే వాడు యాగాలు చేయించేవాడు అలాపని మీద వెళ్తూ వెనక్కు తిరిగి చూస్తే అరుంధతి తననే అనుసరించి వస్తూ కనబడేదట, పురంబెట్టి వెళ్ళి పోతూ వెనక్కుచూస్తే మళ్లా అనుసరించి వస్తూ కనబడింది మళ్లాపురం బెట్టాడు అలా నూరు సార్లుపురం బెట్టినా నూటఒకటవసారి ధగధగలాడుతూ తనను పరించే అరుంధతి కంటబడింది ఆవిధంగా అరుంధతి వసిష్ఠునితో నక్షత్ర మండలంలో చేరింది, సప్తర్షి మండలంలో యేటవాలుగావున్న మూడు నక్షత్రాలలో మధ్యనక్షత్రానికి తాకిపుండివక్కగా మినుకు మినుకుమ నేదే అరుంధతీ నక్షత్రం దానిని కనుగొనటం సులభంగాదు నిదానంగా చూస్తే కనబడుతుంది ఆరనిజోతి లాగా వుంటుంది,

అ అరుంధతీ దేవే హరిశ్చంద్రుని భార్యకు పతికి తప్పితే మరెవరికీ కనబడని మంగళ సూత్రం తాడుకిగుచ్చి మెడలోవేసింది, హరిశ్చంద్రుడు షట్ చక్రవర్తులలో ఒకడు మొదటి వాడు హరిశ్చంద్రదవల అని వరసమొదలౌతుంది. మాటనిలకడమీదనిలబడి, కష్టాలపాలై, అడవుపాలై, భార్యా భార్యాబిడ్డలనమ్మి, తాను కాటికాపరికి అమ్ముడు పోయిబానిస అయి, కాటికాపరి అయినాడు. కొడుకు పాము కాటుకిపోయి నాడు. భార్యా కొడుకును తగలేయాలని కాటికి వచ్చింది కాటి సుంకం ఒకమాడ చాటెడు బియ్యం గుడ్డాయిచ్చి తగలేయా

అన్నాడు లేదన్నది కానిసనన్నది ఇబ్బంది పెట్టాడు, అప్పటికి తెలతెలవారుతున్నది లేదంటావేం మిల మిలమెరిసే మంగళ సూత్రమున్నదిగా దానినమ్మి తీసుకురా. నా కి కావల్సిన బియ్యం, గుడ్డా వదిలేస్తాలే మాడ నా యజమానికివ్వాలి. అనంగానే భార్య అకాటికావరి తన భర్త హరిశ్చంద్రుడేనని గుర్తించింది? ఆవిధంగా కలుసుకుని గెలిచాతు.

ఈ అరుంధతీ దేవే, సీతాదేవి పంచవటి వచ్చినప్పుడు ఒక పుత్తరీయం బహుమనంగా యిచ్చింది, అవుత్తరీయం కప్పుకుంటే సీతాదేవి యెవరికీ కనబడదు. రావణాసురుడెత్తుక పోయింది మాయాసీతనే అమెవేరే అమ్మాయి ఋషికన్య హరిని పెళ్లాడాలని తపస్సు చేస్తుంటే రావణుడు వచ్చిచూసి తనతో రమ్మన్నాడు రానన్నది. పీడించి. మీదకి వచ్చాడు యోగాగ్ని కల్పించుకుని కాలిపోతూ, నువ్వు స్త్రీలను అవమా నిస్తున్నావు స్త్రీ అవగాశక్తి నేనే వచ్చి, నీలంకనూ నిన్ను కల్చివేస్తాను అన్నాది కాలి దుంపగా అయి అక్కడేవున్నది. వానలకూ, యెండలకూ డబ్బవేసింది అజపస్థానానికే సీతారామ లక్ష్మణులు వచ్చారు. అక్కడ సీతాదేవి రావణుని కంటబడింది. ఆమెనెత్తుకుపోవాలని పథకంవేశాడు మళ్లావచ్చిచూస్తే ఋషి కన్య వేదవతి ధగధగలాడుతూ కంటబడింది. తనతోరమ్మన్నా న్నాడు. వస్తున్నావద అన్నది ఆమే సీతాదేవి అనుకుని, రథంలో కూచో, అని యెత్తుకపోయాడు సీతాదేవి ఉత్తరీయం కప్పుకుని కనబడకుండానిలబడి యిదంతా చూసింది. ఆ అమ్మా యిని వారించాలని, రక్షించాలని ప్రయత్నించింది గానీ రథం ఆకాశంలో కెగిరిపోయింది విమానం లాగా ఉత్తరీయం తీసేస్తే తననూ యెత్తుక పోతాడని తీయలేదు పరుగెత్తుతూ

పిలుస్తునే వున్నాది వ్యర్థమైంది, రావణుడు సీతాదేవే అరుస్తూ వస్తున్న దనుకున్నాడు. వేదవతి చూసింది. సీతాదేవిని వూరడించింది. రాముడొచ్చి నిన్నే రావణుడెత్తుక పోయాడనుకుని, లంకకువచ్చి రావణుని సంహరిస్తాడు నేను యోగాగ్నిలో కాలి పోతాను. అపుడునువ్వు రామునికి వుత్తరీయంలేకుండా కంటబడతావు నిన్ను అయోధ్యకుతీసికెళ్తాడు ఈరావణుడు చాలా మందిస్త్రీలని లానేయెత్తుకపోతున్నాడు నేనువీడి అంతంచూడాలని ప్రతిజ్ఞపట్టాను నీరూపంలో నీలో కలిసిపోతాను రాముడునా దైవము. నాకింకవేరేయేమీలేదు, అంతా రామమయమే అని చెయివూపుతూ వెళ్ళిపోయింది.

ఉత్తరరామచరితంలో మళ్లా యీవుత్తరీయం ప్రసక్తి వస్తుంది. సీతాదేవి అవుత్తరీయాన్ని అట్టిపెట్టుకునే వున్నది. సీతాదేవి శత్రువుదగ్గర వంటరిగా వున్నాదని నిందవిని సీతా పరిత్యాగం చేసి ప్రజాభిమానం పొంది ఆదర్శమానవుడు కావాలనుకున్నాడు రాముడు. సీతాదేవి తానే వెళ్ళిపోయింది గర్భిణీకుశలవులుగలిగారు వాల్మీకిచే పెంచబడ్డారు రాముడు సీతావియోగం భరించలేక అశ్వమేథం చేసి గుఱ్ఱాన్నివదిలితే అది వాల్మీకిఆశ్రమం వేపు వచ్చింది కుశలవులు పట్టుకున్నారు లక్షణుడు, భరతడు శతృఘ్నుడు ఓడిపోయరు. గుఱ్ఱంకోసం రాముడేవచ్చాడు గుఱ్ఱం యివ్వము అన్నారు పిల్లలు రాముడు విల్లందుకున్నాడు? పిల్లలూ విల్లుయెక్కుపెట్టి, సీతలోకైక మాత జననియేని అని మొదలుపెట్టగానే, హా! సీతా! అని విల్లు వదిలేసి రాముడు నేలకూలి స్పృహకోల్పోయాడు హనుమవస్తే రామరామ రామసీతా అనిభజనచేశారు పిల్లలు హనుమ

తన్మయుడైనాడు పిల్లలు వాడిని తాడుతో కట్టి తీసికెళ్లి తల్లికి చూపించారు,

హనుమా! రామచంద్రుడు కావున్నాడా? అనడిగింది సీతాదేవి హనుమ రాముని పరిస్థితి చెప్పాడు వాల్మీకివచ్చాడు అంతా రాముడున్న చోటుకి వెళ్లారు.

మాతా! సీతామాతా! నీచేతులతో సేదదీరిస్తేనే రాముడు లేస్తాడు. ఆయన అయోధ్యకుతిరిగి వెళ్లాలి వుపచారంచేయి. అన్నాడు వాల్మీకి,

కాని మహర్షీ: రాముడు నన్ను పరిత్యజించటమేకాక, దేశబహిష్కరణ చేశాడు, కాకితేలేచి, దోషివై దేశనిర్యాసితురాలివై కూడా నన్ను తాకు కావా? అని మరొక శిక్ష వేస్తాడేమో శత్రువుయింట పదినెలలుండి నిందబడ్డావని, రాజకీయనేరస్థురాలివని శిక్షించాడు ఈమాటేమనేరము మోపుతాడో. యేమి అనుభవించాల్సివున్నదో అన్నది,

ముందు రాముడు లేవాలి తెలివిరాలేదు. తర్వాత యేమంటాడూ యేమి శిక్షవిధిస్తాడని చూడాలి ముందులేవాలి మాత రాజుగదూ. అనిధైర్యమిచ్చాడు.

అది తండ్రి ఆజ్ఞలాగా తోచింది సీతాదేవికి అరుంధతీ, అనసూయాదేవీ యిచ్చిన పత్తిరియాలు కప్పాకుని రామునికి పరిచర్యచేసింది. రాముడులేవాడు.

ఊపులకలు సీతతాకితేనే కలుగుతాయి, సీతయిక్కడే యెక్కడో వుండివుండాలి. కంట పడవద్దు అనుకున్నదేమో పరిత్యజించినవాడికి కనపడగూడదనుకున్నదేమో! సీతా?

పేృమమయీా; నన్ను నీవు అర్ధం చేసుకోలేదు, నువ్వులేకుండా లంకనించి అయోధ్యకు తిరిగివచ్చానా ఆదర్శ ప్రభువుగా ంవ డాలనీ ప్రజానురంజకంగా పాలన చేయాలనీ చూశాను నేను నిన్ను అవమానించలేదు అనుమానించ లేదు పరిత్యజించలేదు. ఆరాధించాను. స్వర్ణసీతనుచేసి నిత్యమూపూజించాను ఒకసారి రామునికి కనబడు నీరూపము మరువగనా? నీరూపము! పావన చరితా! పావనీ! అని విలపించాడు.

వాల్మీకి సీతాదేవివేపు చూశాడు, సీతాదేవి ఉత్తరీయా లు తీసేసింది,

ఉత్తరీయమిచ్చింది అనసూయాదేవి అనీ, వంచవటి వదిలితే అతా రాక్షసమయమనే మోసమనీ, యెత్తుకుపోతారనే భద్రతకోసమిచ్చిందనీ పురాణగాథ అన్నీ గాథలే

అనసూయాదేవి అత్రిమహర్షి భార్య త్రిమూర్తులను పాపలుగా మార్చినామె అత్రిమహర్షి గూడా నక్షత్రమండలం లో వున్నాడు కల్పంమారినప్పుడు సప్తర్షిమండలం మారు తుంది.

అరంజోతిని కాలేజీలో చూశాడు రమణ అమెదయాగుణం క్షమాగుణం, స్నేహభావం, సౌమ్యంగా వుండటం గమనిం చాడు ఉద్రేకిగాదు తొందరపాటూలేదు అత్యాశాలేదని నోటీస్ చేశాడు పెళ్లాడాలని తలంపువచ్చింది ఇంటో చేపితేయాటం బాంబు తెస్తున్నాను. అంటే చూసినట్టు చూశారు, తల్లిదండ్రులు చిన్నసైజు యాటంబాంబు అతని చేతిలోవున్నట్టు అదికింద పడేయగానే యిల్లంతా దట్టమైన నల్లని పొగ వ్యాపించి

పుక్కిరి మిక్కిరి చేసి, మర్యాదలూ, ఆచారాలూ, మంటగలిపి సంఘవైకల్యం కలగజేయబోతున్నట్లూ చూశారు రమణవంక.

తన సత్తా వాళ్లకు తెలియక అలా బెంబేలు పడిపోయారని వూహించి రమణమారుమాట లేకండా యిల్లు విడిచాడు.

అరంజోతీ! నేనుసావుదీ అరేబియా వెళ్లి వుద్యోగం చేసి గల్ఫ్ దేశంవెళ్లి వుద్యోంగం చేసిడబ్బు సంపాయించు కొస్తాను ఇక్కడే మున్నదీ? చిన్న జీతమేగా, పిల్లల్ని కంటివీ వాళ్లను చదివించుకోవద్దూ మనం వేరే యిల్లుకట్టుకోవాలి ఇక్కడ ప్రైవేట్ ఫర్మ్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేసినా చాలదు యెనాల్టికి తేలుతాము ప్రమోషనూ లేదు ఇంక్రిమెంటూలేదు గొజ్జెతోక లాగా జీతం యిచ్చేపదిరాళ్లూ కడిగియిస్తాడు యజమాని మరో వాణెం అంటుకున్నదేమోనని అనుమానం అలీబాబా పిల్లాం తోటి కోడల్ని అడిగి కొలిచేపాత్ర తెస్తే, దానిమైనం అంటించి యిచ్చిందని చూసుకోలేదుట ఒకబంగారునాణెం మైనానికి అతుక్కుంటే తిరిగి యిచ్చేసినప్పుడు యేలకొలిచారోనని చూసి బంగారునాణె ముండటచూసిందిట తోటికోడలు మొగుడు ఖాశీమ్‌తో చెప్పిందిట ఖాశిం వెళ్ళి తమ్ముడు అలీబాబా నడిగాడట కొలిచేంత బంగారునాణే లెక్కడివీ? అని దాంతో కథ ముందుకు నడిచింది అలాగానైనే మీరాల్చకుండా జీతమిచ్చి పంపుతాడుబాస్ అని తనవుద్దేశం హాస్యంద్వారా వెల్లడించాడు రమణ

యెక్కడుండమన్నారు మీరంటూ అంతగా వుండి కంటబడుతుంటేనే,నాస్టేటస్ యింతబావున్నది. మీరు దూరతీరాలకు అందునా గల్ఫ్ దేశాలకు వెళ్తేయేమౌతందీ? అన్నది జ్యోతి.

యేమౌతుంది? మావాళ్ళదగ్గరేవున్నావు తెలివి తక్కువగా. మావాళ్ళ వద్దవుండమనటం లేదే నేను కాంట్రాక్ట్ పద్ధతి మీద వెళ్తున్నానంతేగా. అక్కడే వుండబోవటం లేదు. ఓవేళ అటువంటి అవకాశంవస్తే నిన్నూ పిల్లల్నీ తీసికెళ్ళనా. ఒక్కడినే డబ్బంతా తినేస్తూ వుండిపోనా నిన్ను సుఖపెట్టాలనేగా తెచ్చుకున్నదీ? అని హాస్యాలాడి నవ్వించి వెళ్ళిపోయాడు రమణ.

మూడేళ్ళకాంట్రాక్టు అయిదేళ్లకు పెంచారు గల్ఫ్ దేశీయులు. మంచి ఆనెస్ట్ ఫెలో. కర్బియాస్వంచనలేదు ద్రోహబుద్ధిలేదు చూపులకు బాగుంటాడు. ఎక్స్ట్రావర్కు గూడా చేస్తాడు. దానికివేడిగా డబ్బు చెల్లించమనడు. లాభాలు చూపాడు మంచి సలహాదారు అని గూడా గమనించి ఉద్యోగకాలం పొడిగించారు. అవినీతిని అరికట్టలిగాడని సంతోషించి శలవుయిచ్చి పంపారు.

రమణవచ్చి చూస్తే యెక్కడ వుంచివెళ్ళాడో అక్కడలేదు దూరపుబంధువులనుండి కూపీలాగి కనుగొని వెళ్ళాడు తీరావెళ్ళి చూస్తే పరిసరాలుబాగాలేవు చిన్నయిల్లు దోడ్లోబావిలోతు కొళాయి నీరు రెగ్యులర్‌గా వదలడు ఆచిన్న అద్దెయింటివరండాలోనే అవూ దూడా. వంచితం, పేడావాసన కోరింతదగ్గు అనే అంటువ్యాధి తాకింది పిల్లలకు. జ్వరం వాంతులూ. యెప్పటికప్పుడు పెలిబూడిదచల్లి వామీటింగ్ చీపిరితో ఆట్టమీదికి తీసేసి, నేలమీద డెట్టాల్ చల్లికడిగి యిల్లు శుభ్రంగా వుంచాలనీ, పక్కలు శుభ్రంగా వుంచాలనీ ట్రై చేస్తున్నది అరుంధతి టైం చాలక జాబ్ రిజైన్ చేసిందట చాలా చిక్కింది, పాపం, పిల్లలకు పచ్చం మందు తాగించటం దగ్గకూచోటం చేస్తున్నది.

రమణమ్మ వసుకి నొప్పి కలిగింది మంచి వైద్యుని తెచ్చాడు. ఖూరుగుదూటి పరుపులు దిళ్లు కొనితెచ్చి కొత్తదుప్పట్లుతెచ్చి మెత్తని పక్కలు వేసి, వడుకోబెట్టి దోమతెరలు కట్టాడు,

ఆవెందుకు కొన్నావు జోతీ! పాలు పోయించుకుంటే సరిపోలా? అన్నాడు మెల్లిగా.

ఆవు నాది కాదు నేకొనలేదు నాఫస్టకజిన్ బ్రదర్ నన్ను చూసిపోదామని వస్తూ, తనువున్న వూళ్లో దొంగతనాలు యెక్కువట, ఆవునూ దూడనూగూడా వెంట తెచ్చాడు ఇక్కడ బావుంది చిన్నపిల్లలతో ఒక్కతెవూ వున్నావు తోడుంటానని మరివెళ్లలేదు. వాడిని పంపివేయటం నాకు చేతగాలేదు. అన్న దివండురసం తీస్తూవంటింటో అటకమీద గడ్డి పేర్చావేం? పాములు చేరవూ? యెలుకలు రావూ? అదేంపని? అలా అడుగుతూ వండురసం అందుకుని కొడుకును కూచోబెట్టి వండురసం తాగిస్తున్నాడు.

నేను పేర్చలేదు వద్దు అంటే నన్ను కేర్ చేయలేదు, మా అమ్మావచ్చింది, ఆమెవత్తాసు పలికింది గడ్డిధర పెరిగిపోతువ్నదట. అందుకని స్టాక్ వుండాలిట అని వండు చెక్కలు పారేయటానికి వెళ్లింది జోతి.

అక్కడే యెందుకుండలేదూ, వేరుబడ్డావా? అక్కడే వుంటే మీ అమ్మే వండి పెట్టేదిగా ఇవేం తెలివితేటలూ? తెలివిగలదాని వనుకున్నాను సుమా జోతీ వోనీ అదివడలేద్దాం ఖర్చులన్నీ నీవేనే దేనికి వేరువడ్డటూ? అని కూడా తిరిగాడు.

మీకు చెప్పినా అర్థంగాదు. తెల్లనివవన్నీ పాలు అనుకుంటారు. భూమి మీద పడంగానే అర్గురు శత్రువులూ అటాక్ చేస్తారు వారిని జయించలేని వాళ్లు యీ ఆ అసూయలకు లోనై యిల్లు నరకం చేసి; మనుషుల్ని విడదీసి గెలటెస్తారు, విడిపోయివేరే వున్నా వుండనివ్వక వెంటబడి బాధించి అవమానిస్తారు. పాండవులను అడవులకుతోలి, అక్కడ సుఖంగా వుండనిచ్చారా ధార్త రాష్ట్రిలూ, సైంధవుడు ద్రౌపదిని పట్టుకుపోవాలని చూడలేదూ కోత్తేమున్నది మీరు వెళ్లెప్పుడే నేను మీకు సున్నితంగా తెలియజెప్పితే, వినిపించుకోకండా వెళ్లిపోయారు అన్నది వంటకువప్రమిస్తూ,

వరిగా అర్ధంగాక రమణ జోతివకేచూశాడు,

రమణ మంచీపేరూ డబ్బూ!సంపాదించుకుని కాంట్రాక్టు ఉద్యోగం అయిపోగా తిరిగివచ్చి జిల్లా అధికారి అయి! జోతినీపిల్లనీ, తెచ్చి దగ్గరపెట్టుకున్నాడు పెద్దయిల్లు యెకరంస్థలం ఇంటికన్నినై పులాపూల మొక్కలూ, కూరపాదులూ, క్రోటన్సూ ఫలవృక్షాలూ, అరటి చెట్లూ, కొళాయీ, బావి యింటిముందు ఫౌంటెన్ నీళ్లు విరజిమ్ముతుంది నౌకర్లు పనిమనిషి వచ్చిపోయే బంధుకోటి వారికి ఘనమైన మర్యాదలు. ఉండుండి యిద్దరు వంటవాళ్లు వచ్చేవాళ్లు విందులు వినోదాలు ఫంక్షన్స్కి ఆహ్వానాలు వచ్చేవి.

రమణచాలా గర్వపడ్డాడు ఈజోతికెంత పై భవమబ్బిందో వావల్లగదా అనుకున్నాడు యెక్కడో నామరూపాలులేని స్త్రీ ఓనాడు వేడు యింతహోదా!

దుర్యోధనుడు కర్ణుని కీర్తిపాకిపోతుంటే,

యేమిటి వీడిగొప్ప నేనుగదా వీడికి అంగ రాజ్యమిచ్చి రాజునుచేసింది, నేనలా చేయకపోతే వీడిని సూతపుత్రా! రాధేయా అనే పిలుస్తూవుండేవారు అంగరాజా! అనే వారుకాదు అనుకున్నాడు.

కాలచక్రం గిర్రునతిరుగుతూనే వుంటుంది. ఓడలుబళ్లూ బళ్లు ఓడలూ అవుతాయి కాలగర్భంలో యెన్నో వింతలు యెన్నో సామ్రాజ్యాలు

రమణ రికార్డుతెలిసిన పరాయిరాష్ట్రం వారు గౌరవ సలహాదారుగా ఉద్యోగమిచ్చి రమ్మన్నారు వాలా పొంగిపోయాడు రమణ.

జోతీ! నీవిక్కడేవుండు నేనుమళ్లా యిక్కడికే వస్తామళ్లా యింతవసతిగలయిల్లు దొరకకపోవచ్చు అని సంతోషంతో వెళ్లిపోయాడు. రెండు సంవత్సరాలు వరుగెత్తిపోయాయి మళ్లీ కొద్దిడబ్బూ సంపాయించుకుని అదేవూరువచ్చి •ట గ్గాకి వెళ్తే జోతిలేదు ఆయగుపోతుగును వాకబ్‌చేసి జ్యోతివున్న యిల్లు కనుక్కోగలిగి యింటికిచేరాడు రమణ.

మర్యాదలందినై భోజనమైంది మంచం మీద పవ్వళించాడు. తాంబూలచర్వణం చేస్తూ నవ్వుతూ అన్నాడు.

జోతీ! వుంచినచోట వుండలేవూ! నువ్వు చేసినపనిగూడా బాగాలేదు మునుపటి యింటాయనెనాకు లాయరుద్వారా నోటీసచ్చింది నీభార్య ఆరంజోతి నోటీస్ యివ్వకుండా మూడు నెలలు ముందే చెప్పకుండా అద్దెయివ్వకుండా యిల్లు ఖాళీచేసి

తాళం పెట్టి వెళ్ళిపోయింది నేను వెతికిపట్టుకున్నాను కాని ఆరంజోతి ఆనెల అద్దెచెల్లించలేనన్నది. ఆమెతల్లిగాబోలు కంగ జేసుకుని, నానాదుర్భాషలాడి నన్ను గెంటేసింది జోతిబ్రదర్‌గా బోలు దొడ్లోవన్నీ కోసుకెళ్లాడు. అడుగూబొడుగూగోకి తీసి కెళ్లాడు మీరునాకిస్తానని ప్రామిస్ చేసినవిగూడా యెత్తుకు పోయాడు ఇంట్లోగానా బజానా సాగిస్తు, వేరేయెవర్నీ అద్దెకు రానీయటం లేదు మూడునెలల అద్దెచెల్లించి యిల్లునాకు స్వాధీ నం చేయనిచో కోర్టుద్వారా తగినచర్య తీసుకునే అధికారం నాకున్నది అని వల్లిస్తూపకాపకనవ్వాడు రమణ.

వంటింటో అన్నీ వడ్డించుకుని, తీరుబాటుగా భోజనం కానిస్తున్న పెద్దత్తగారు, అంటే జోతి మొదటి పెత్తల్లి, అనవ్వా ఆకథ వింటూనే వున్నది వంటింటి తలుపులు తీసేవున్నాయి భోజనంకానిచ్చి విస్తరిపారేసి చెయ్యికడుక్కుని, చెయ్యి కొంగుకు తుడుచుకుంటూ వచ్చింది. నిటారుగా నిలబడింది, నిండా ఆరడుగుల మనిషి బొద్దుగా వుంటుంది పెద్దకుంకుమ బొట్టూ పట్టుచీరా రవికా చేతులకు వలకలమురుగులు రెండేసి.

అల్లుడా! నీకు పుస్తకజ్ఞానం తప్పితే లోకజ్ఞానంలేదేమో చదువులోదిట్టవేమో. పనిచేసి చూపటంలో సమర్థుడవేమోగాని యింగితజ్ఞానం లేదేమో అయింటామె నువ్వు పొరుగురాష్ట్రం పుడాయించిన మూడు నెలలకే ప్రత్యక్షమైంది. నీకింతయిల్లెం దుకూ ఖాళీచేయి అనినసపెట్టింది మరో అద్దెవాళ్ళను తెచ్చివాళ్లు పెద్దకుటుంబం, అద్దెగూడా యెక్కువేయిస్తామంటున్నారు అని శిష్టవేసి యాగీ చేసింది, నేను నాచెల్లికూతురు, నేనున్నవూళ్లోనే వున్నదని తెలిసిచూడవెళ్లితేయిదీ పరిస్థితి. నువ్వుతగినంత

డబ్బుపంపలేదెందుకనో నౌకర్లుమానేశారు. పనిమనిషి కాన్పు కెళ్ళిరాలేదు, మరోమనిషినీ పంపలేదు. ఆహావేవీ అంతా మా అమ్మాయే శుభ్రించేసి, మొక్కలకినీళ్లు పోయాల్సివచ్చింది, పిల్లలు చిన్నవాళ్లైనా బడినించివస్తునే తల్లికిసాయపడేవాళ్లు ఇంటో యేనుగంతయింటామె, యేనుగతిండీ, రాత్రిళ్లు మర చెంబుడుపాలు తాగేది డబ్బేదీ నువ్వీ వచ్చి వెళ్లావా అల్లుడా! నేనేచూడలేక యేమిటీ అవస్థ అని జోతినీ పిల్లల్నీ తెచ్చేసు కున్నా ఇంతలోనువ్వు పంపినకాలేజీగాబోలు వచ్చి యింటామె కిస్తానన్నవి యిచ్చేయమంటే జోతినోరు వెళ్ళబెట్టింది.

నాకు తెలియదే నాతో చెప్పలేదే బోనీ ఉత్తరమన్నా రాయలేదే యేమిస్తానన్నారు యేమేమివ్వాలో ఉత్తరం ద్వారా తెలియ జేయుచ్చుగా. అన్నది.

నేనే నువ్వు పంపిన వాడిని లాక్కెళ్లా రెక్కబట్టుకుని యేదీ కాగితం చూపమన్నా గడవంచె, డైనింగ్‌టేబిల్ కాళ్లు విరిగిన కుర్చీలు ఆరు అలాటిలిస్టుచూసి, అవి అయింట్లోనే ఉన్నాయి మేము మోయగలమా? కూలీకిడబ్బేదీ మీఅమ్మాయి వంటగిన్నెలు, గుడ్డలూ పిల్లల్నీ తీసికెళ్లాను. ఆవిదానివే మాట మిగిలావో కోర్టుకీడుస్తా, అంటుండగా యింటామెలవ్వరొచ్చి అంతట బోనీయండిబొమ్మగారూ! దానికి హైపర్‌టెన్షన్‌వున్నది. బి పి వున్నది మీమానాన మీరుండండిదాన్ని నేకంట్రోల్ చేస్తా దానిమొగుడు మంచంలో వున్నాడు. లేవలేడు దిగు లుగావున్నది అని దాన్నితోలుకెళ్లాడు. నువ్వు పంపిన దగుల్బాజీ నోరూ రెండోదీమూసుకుని, కళ్లు తేలేసి, దణ్ణం పారేసి వెళ్ళిపోయాడు. అఘోరించినట్లున్నదల్లుడా! అని నోటి మీద చెయ్యేసుకుని నవ్వసాగింది.

రమణానవ్వాడు.

అది అద్దెవాళ్లనూ రానిచ్చిందీ, నీదగ్గర్నించీ గుంజింది తెలివి అంటే దానిది అని విశ్రాంతి కోసం వెళ్ళినడవాలో చాప మీద వాలింది.

జ్యోతిసోషల్‌వర్కర్‌గా, లైనెస్‌క్లబ్ మెంబరుగా నైట్ స్కూల్లో లెక్చరల్‌గా పనిచేస్తున్నది, పిల్లవాడికి పరాయి రాష్ట్రాల్లో పెద్దచదువుల్లో సీట్లొస్తే వెళ్ళిపోయారు ఇద్దరు పిల్లలు ఉపకారవేతనంమీద విదేశాలు వెళ్లారు రమణనిపూల్ ఆఫీసర్‌గా అమెరికా రమ్మని ఆహ్వానం వచ్చింది ఫైనార్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ అయినాడు సాంస్కృతిక మార్పిడీ పద్ధతిమీద పిలి పించారు, అమెరికన్స్ భారతీయజానపదగాథన్ని నాటకనాట్య రూపాలలో చూపించాలిట ఒకబృందాన్ని వెంటబెట్టుకెళ్లాలి.

జ్యోతి యీభవనం గవర్న్మెంటుది ఖాళీచేసి నాబదు లొచ్చే ఆయనకిచ్చేయాలి, రెండుగదులద్దెకు తీసుకున్నాను. సామాను వాటిలో సద్దిస్తాను. నిన్ను మావాళ్ళ దగ్గరదింపి వెళ్తాను, మొదట్లోయేదో సిల్లీ అబ్జెక్షన్స్ లేవదీశారుగాని జ్యోతి, యిప్పుడు మావాళ్లు వచ్చేస్తావవద్దారు మా అమ్మకు మేనగోడలు వౌతావుట నువ్వు. దాయాదులుగదూ తగాదాలు వచ్చి దూర మైనారుట మీ అమ్మదే తప్పు విడిపోవటానికి కారణయామే అన్నారు, మాఅమ్మా నాన్నానూ. ధనహీనుడనీ, ఉద్యోగి కాదనీ, భూస్వామి అనీ తూస్కరించి, సంగీతంటీచరుగా వెళ్ళి పోయిందిట మీఅమ్మ మాఅమ్మ దాయాది అన్నగారు పిల్లల్ని తానే పెంచాడట నువ్వుమావాళ్ళని గౌరవంగా చూస్తు, అను కూలంగావుండాలి తలలోనాల్కలాగా మెలగాలి ఇన్నాళ్ళకు

అత్తవారు రానిచ్చారు. కోడలుస్టేటస్ యిచ్చారు అని గర్వ పడాలి నువ్వు. ఆలావూదరపెడుతూ ప్రయాణం కమ్మన్నాడు

అవన్నీ బాగున్నాయిగానండీ నాకింకా ముసలితనం రాలేదు, అన్నాది ముక్తసరిగా మీరులేకుండా మీయింట్లోనే నుండటమేమిటీ అర్ధంలేని సలహా అన్నాది.

నిన్నెవరూ యేమీ చేయలేరు అని రెక్కబట్టుకు తీసికెళ్ళి కారులో కూలేసి డ్రైవరుతో చెప్పాడు.

రైల్లోయెక్కించిరా. డిక్కీలో ఆమె పెట్టెలున్నాయి రైలుపెట్టెలోపెట్టు అక్కడికి మావాళ్లు స్టేషన్కొస్తారు, ఇది గోటికెట్టు అని అందించాడు డ్రైవరుకి.

యాడాది గిర్రున తిరిగింది. రమణ దిగ్విజయంగా అన్నీముగించి, ప్వదేశం, స్వంతవూరు, స్వంతయింటికి జోతి కాళ్లకు నీళ్లిచ్చి క్షేమమడిగి వెళ్లిపోయింది. పగలల్లా విదేశం లోని వింతలూ వినోదాలూ. కబుర్లూ చుట్టా భోజనాలు ప్రెజెంట్సు యివ్వటంతో సరిపోయింది. జోతి యెక్కువగా యెదుట బడలేదు నిద్రవేళైంది అయినా అందలేదు పగలల్లా కళ్లతో వెతికితే యేదోపని చేస్తు అటుతిరిగి కనిపించింద తలెత్తదు ఇటు తిరగదు.

విసుగేసి పక్కమీదినించి లేచిపోయివెళికాడు ఆవుల శాలలో నులకమంచం మీదున్నది పిధి దీప పడింది మనిషిని చూసిలేచింది జోతి రమణ ఆశ్చర్యపోయాడు మంచం మీద కూచుని అడిగాడు,

ఇక్కడపడుకున్నా వేం జోతీ మేడమీద పడుకోటంలేదూ,

నిలబడివున్న జోతినవుతూ అన్నది పాతివ్రత్యం పాటి స్తున్నా భర్త విదేశంలో వుంటే అసలు ఆచారప్రకారం నేల మీద పడుకోవాలి,

పశువులు ఉమ్మవూ? భయంవేయదూ పురుగులూ యీగలూ దోమలూ కుట్టి రోగం రాదూ?

పశువులు కుమ్మవు అదిమనలాంటిదే ద్విపాత్తు అని దయగా స్నేహంగావుంటాయి తోడు ఉంటాయి కీటకాలు నన్నే మీచేయలేవు నాకు వాటివల్లరోగం రాదు నారక్తంలో రోగాన్నెది రించే శక్తివున్నది నేనుయెదిరించ లేనిది మనుషుల్నే మేడ మీద అర్యులు పవ్వళిస్తారు పశువులమధ్య అడివి మనుషులు నిద్రిస్తారు అన్నది తలెత్తకుండా.

అడివి మనిషి అన్నానని దెప్పుతున్నది ఇన్ని రోజుల తర్వాత యింటికి వస్తే యిదీ ఆదరమూ సత్కారమూ అని విసుక్కని లేచి పోయాడు రమణ.

మేడమీదికి పోదామని మెట్లగదిలో అడుగుంచాడు పై మెట్టుమిదున్న మనిషి మెల్లిగా అడుగుతున్నాడు.

ఇవాళ దాన్ని పంపవా? యెవర్ని పంపుతా ఇవాళ ఓ పట్టాన నాకు నిద్రపట్టదు అది సోదరుని గొంతు,

రెండు మెట్లుయెక్కి గోడపట్టుకునిలబడిన తల్లి అంటు న్నది. ష్! అని నోటి మీద వేలుంచుకున్నది ఇవాళరాను

రాలేదు,తమ్ముడొచ్చాడా. నువ్వలా తెలివితక్కువగా మాట్లాడ రాదు, గుంభనగా వుండాలి నేను దాన్ని యేదో మిషపెట్టి పైకి పంపుతాలే తొందరపడకు నిద్రమాత్ర వేసుకున్నావా? రక్తపోటుకి మందు వేసుకున్నావా?

రమణ మెల్లిగావెళ్ళిపోయాడు.

మరునాడు జోతి దినచర్య గమనించాడు రమణ తలారా స్నానం చేసి తలపిడప వేసుకుని, తడిచీరా రవికతోయింటి పని అందుకున్నది చాకలి వుతికి పిండిపెటిపోయిన బట్టలమీద మళ్ళా నీళ్ళుపోసి పిండి ఆరేసింది తోమి భోర్లించిన గిన్నెలు చెంబులు వళ్లెలమీద నీళ్ళుపోసి కడిగి యింటో పెట్టింది. వంటామెకన్నీ అందిస్తు, పప్పురుబ్బి యిచ్చింది భోజనాలయాక యెంగిళ్ళు తీసి నేలకడిగి తుడిచి, వంటామె భోజనమయాక గిన్నెలన్నీ దొడ్లో పెట్టి నీళ్ళుపోసింది. అప్పుడు వరండాలో విస్తరిముందు కూచుని తింటున్నది,

యెదురుగావచ్చి నిలబడ్డాడు తలెత్తింది.

నలుగురితో తినవూ కోతీ!

మా అమ్మ మంచిదిగాదట మీకూ తెలుసు అందరిసర సనకూచుని తిన వద్దు అన్నారు మీ అమ్మ అని తలవంచుకు తినసాగింది.

అన్ని పన్లూ నువ్వు చేయట మెందుకూ?

చెప్పాగా మనుషుల నెదిరించ లేననీ అబలహీనతవల్లే మీకు వశమైనాను పెద్దతాళ్ళు చెప్పినట్టు నడుచుకోవాలిట

అనుకూలంగా, వినయంగా, కలుపుగోలుతనంగా వుంటూ గౌర వంగాచూడాలని మీరు చెప్పివెళ్లారు వెంట తీసికెళ్లారా? తిన టమై పోయింది. విస్తరి మడిచి పట్టుకులేచింది జోతి.

రమణను మళ్లా పదవీ హోదా వరించాయి, సమర్ధతా నిజాయితే స్నేహభావమే అలాతెచ్చిప్రాయి,

బెడ్‌రూమ్‌లో బెడ్‌మీదపడుకుని చదువుకుంటున్నాడు. భోజనాలైనాయి మధ్యాన్నం దాటింది ఫాన్ తిరుగుతున్నది, కిటికీలోంచి మంచివెల్తురు పడుతున్నది మనప్రాంచీన పంస్కృతి, శిల్పము గాంధారశిల్పము, హిందూసివిలిజేషన్ వాకిలికి మందమైన తెర అడ్డమున్నది గాలికి కదులుతుతున్నది

అవతల డాయింగ్ రూమ్‌లోనించి మాటలు వినబడు తున్నాయి స్త్రీలకంఠలు

అరంజో మీరు ఒప్పకోవాల్సిందే మేము సన్మానించ తీర్మానించాము [ప్రోగ్రామంతా నర్ధయమైపోయింది ఆహ్వా నాలు వెళ్లాయి.

బాగానే వుందిగానో ఫ్రెండ్స్ అసన్మానం వల్ల నాకు ఒరిగేదేమీ లేదు ఆయనలో జెలసీ పైకి తెచ్చిన దాన్ని అవు తాను అదీనాభయం, మీరంతా నన్ను గుర్తించారు చాలు డంబంగా అనన్మానమెందుకు అటువంటి సన్మానంకోసం యెదురు చూసే వారికిస్తేబాగుంటుంది అన్నది జోతి. ఒకగడ పరి స్త్రీ అంటున్నది. అవన్నీ పాతకాలపు భావాలు అరంజోతీ! మనకు మనమే పబ్లిసిటీ యిచ్చుకోవాలి, మనల్ని వాళ్లు అడిచి ట్టివుంచినట్టేమనమూ వాళ్ళని అణిచివుంచాలి, అదే వుమన్

లిబ్‌ముప్‌మెంట్ ఇపుడు చాలా మహిళాసమాజాలు, సంఘాలు ముప్‌మెంట్సు నడుస్తున్నాయి రమణగారి సంగతి మేం చూస్తాంలే ముందునువ్వు నీ అంగీకారం యిచ్చేయాలి సన్మాన మయాక ప్రోగ్రామ్ సౌందర్య ప్రదర్శన, అది పరిమళద్రవ్యా లూమై పూతలూ, అలంకారవస్తువుల వ్యాపారం చేసేవారు యేర్పాటుచేశారు, మేముగాదు. అనవవ్వింది,

అరంజోతి నవ్వింది,సరేవస్తాను మిమ్మల్ని చిన్న బుచ్చితే మర్యాదపోయేట్టున్నది, అన్నాది,

సాఫ్ట్‌డ్రింక్స్ తాగి బిస్కట్సు తిని వెళ్ళిపోయారు సభ్యు రాండ్రు.

మరునాడు పొద్దున తొమ్మిదిగంటలకి కార్లలోవచ్చి రమణ నాహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందించారు.

మీరు సాయంకాలం అయిదింటికి రెడీగావుండాలి. కారు తెచ్చి మేమే తీసికెళ్తాము. మేముసాటిస్త్రీని సన్మానింపదల చాము. తర్వాత బ్యూటీ డెమాన్ స్ట్రేషన్ తర్వాత బ్రహ్మర్షి వసిష్ఠ అనే చిత్రం చూపుతాము టీ భోజనం అన్నీ అక్కడే అన్ని సదుపాయలూ చూస్తాము స్వయంగా అనినవ్వి సభ్యు రాండ్రు వెళ్ళిపోయారు.

యోదోపూలగుచ్ఛమిచ్చి,, నాలుగు మంచి ముక్కలు చెప్పి, వంపేస్తారని వూహిస్తూ సోఫాలోకూచూన్నాడు రమణ అతిధులు వచ్చిహాలునింపుతున్నారు.

హాలు అలంకరణే చాలాబావున్నది ఇద్దరమ్మాయిలు ఒకేయెత్తు ఒకేదుస్తులు, అందమైనతలకట్టు వేదికనెక్కి మైక్

ముందు నిలబడి, శ్రీయగా ప్రార్థనా గీతం పాడారు. మము బ్రోవవె దుర్గా! జననీ జగదంబా! ఆర్కెస్ట్రా సున్నితంగా వినిపించింది.

అధ్యక్షురాలు, సభ్యులు, సెక్రెటరీ, అరుంజోతీ వేదికమీద కుర్చీలలో కూచునివున్నారు వారి ముందు బల్లాదానిమీద టేబిల్‌క్లాత్, పూలవాజు. అధ్యక్షురాలు లేచి వందనం చెప్పి ప్రోగ్రామ్ చదివింది.

జోతిలేచి నిలబడి పక్కగావచ్చింది. ఫ్లాష్ బల్బ్స్ వెలగ సాగాయి, పూలగుచ్ఛమిచ్చారు, పూలదండ వేశారు. మేరిమి పట్టుచీరకప్పారు. దండ తీసిబల్ల మీదుంచింది, ఇద్దరు స్టూడెంట్స్ పర్స్ యిచ్చారు, సెక్రెటరీకిచ్చింది రెండుమాటలు చెప్పి వందనం చేసి వెళ్లికూచున్నది.

ఒక సభ్యురాలు లేచి పేశ్శమైక్ ముందు నిలబడిచెప్పింది

మేము మా జోతిని గర్వంగా తలుచుకుని సన్మానించాము సమర్థురాలైన సోషల్‌వర్కర్ గుడ్ హౌస్‌వైఫ్‌గా మంచిపేరు తెచ్చుకోబమేగాక ఓరిమి, సహనము సౌశీల్యమూ నిలుపుకులటూ, ప్రాచీన సంస్కృతిని కాపాడుతూ వచ్చింది తమ అవసరానికి వచ్చి తనను నొప్పించినా, దయను శాంతమును కోల్పోలేదు, అటువంటి మనకి ప్రవృత్తికి గొప్ప సంస్కారం కావాలి, సీతాదేవి గూడా చివరివరకూ భార్యననే గుర్తుపెట్టుకున్నది, గాని చక్రవర్తితో సమానహక్కులున్న వ్యక్తినని అనుకోలేదు. అందుకే ఆరాధనీయురాలైంది ఆదర్శ స్త్రీ అయింది, ఆంతమాత్రాన చేతగానివారముగాము సత్యవంతుని పునర్జీవి

తుని చేసింది సావిత్రి. అంటే మందకొడిగా వున్న వానిని చైతన్య వంతుని చేసింది అని అర్ధం పాండవులలోని పౌరుషాన్నీ ప్రతిజ్ఞాపాలనను పైకితెచ్చింది ద్రౌపదే నలచక్రవర్తిని నేర్పుగాతెప్పించించి నిరాశనుపోగొట్టి రాజ్యంగెలుచుకునేట్టు చేసింది దమయంతీదేవే మీకుశక్తికపోతే చాతకపోతే మమ్మల్ని మేమేగుర్తించుకుని సన్మానించుకోవాలి అనినవ్వి వెళ్ళిపోయింది

వేదికమీద వెలుగులో అరుంజోతి దీపంలాగా వెలిగింది తానేలేచి నిలబడింది మైక్ ముందుంచారు, నేను అరుంజోతి అనే స్త్రీని గౌరవించారని అనుకోటం లేదు భారతీయస్త్రీ, ఆమెలోని స్త్రీత్వాన్నీ గౌరవించారని భావిస్తాను. అని వందనం చేసికూచున్నది. వేడివేడికాఫీ రెండువేడిమసాలాగారెలు సర్వ్ చేశారు హాలంతా నిండిపోయింది పాన్లుతిరుగుతున్నాయి వేదికఖాళీ అయింది. సహజసౌందర్యానికి, పరిమళ ద్రవ్యాలవాడకం వల్ల. అలంకారం చేసుకోటం వల్లా, సౌందర్యయెలా యినుమడిస్తుందో ప్రదర్శిస్తున్నారు. అంతేగాక అనాకారిని యెలా అందంగా చూపించవచ్చో మేకప్ ద్వారా చూపిస్తున్నారు.

రత్నాలు సహజంగా విలువైనవే కాని వానిసానపట్టితే రూపంతెప్పిస్తే. బంగారంలో పొదిగితే వాటి విలువ అందం యినుమడిస్తుంది పదిరెట్లౌతుంది. అలాగే శరీరవ్యాయామం వల్లా, డయట్ చూడటంవల్లా అలంకారం చేసుకోటంవల్లా పరిమళద్రవ్యాలువాడటంవల్ల, అందంయినుమడిస్తుంది సంగీతం నేర్వటం వల్ల, తీయని గొంతు, ఒదుగు, మెత్తదనం వస్తాయి అలాగే అలంకరించుకోటం గూడా ముఖ్యము అని చెప్తూ వాటిని వాడటంయెలాగో చేప్పేందుకు చూపేందుకూ నియమితమైన

ఒకసుందరి చెప్తూ చూపుతూ, అన్నది కనక ఆలంకారం చేసు కోటమనేది నిర్లక్ష్యం చేయరాదని మా అభియ్రియం అని నవ్వింది.

జోతిని వేదికమీదికి తెచ్చి అలంకార సామాగ్రివాడుతూ కనుబొమలు దిద్దంది గోళ్లకురంగువేసింది రెప్పలమీదరంగు నన్నని కాటుకగీరలు రెడ్‌చీక్. శిరోజాలం కరణ. అరచేతిలో డిజైన్ పాదాలు గోళ్లకురంగు అందమైన హైహీల్సు చీర అందంగాదిద్ది కుచీళ్ల మీదరాళ్ళపిన్లు, పమిటపిపిన్ను నడిచి చూపించమని లేవదీసి వీపుతట్టింది ఆరంజోతి నవ్వావుకుంటు జుట్టు ఫానుగాలికి కదలగా, వయ్యారంగానడిచి చూపితే ముప్పైయేళ్లా యవ్వనిలాగా కన్పించింది సభికులలో అయిదో వరసలో వున్న రమణ ఆశ్చర్యపోయాడు.

నాజోతి అందగత్తె సొగసరి నేను గమనించలేదు, అనుకుంటుండగానే మైక్ ముందునిలబడి, జానవదగేయం పాడసాగింది జోతి తీయనిగొంతు అయిదునిమిషాలే నిమషంలో తివాసీ పరిచి వీణకృతి చేసి వుంచారు జోతినిదానిముందు కూచోబెట్టి మైక్ వుంచారు. కృతివాయించింది మరొకమ్మాయి వచ్చికూచుని తాళం వేస్తూపాడింది. వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు వీణతీసేశారు ఒకమ్మాయిమైక్ పైకిలాగి చెప్పింది,

అంతానవ్యంగా జరిగింది. ప్రేక్షకులకు ధన్యవాదాలు, భోజనం తయారైంది పదిహేనునిమిషాలు విశ్రాంతి తీసుకుని రండి అన్నీ అమిర్చి వుంటాయి పళ్లేలలో పెట్టుకుతినాలి. అని వెళ్లిపోయింది.

ఆరుబయట రమణ చుట్టూచేరారు. కొందరు స్త్రీలు మాట్లాడుతుంటే వింటూనిలబడ్డారు.

లోపలికెళ్లేప్పటికల్లాబల్లలమీద వేడివదార్థాలున్నాయి శాకాహారము మాంసాహారము అనిరాసిన అట్టలుంచారుమధ్యలో అందమైన తెరవుంచారు వెట్‌లాగా వున్నాది. పళ్లెలుస్పూన్లూ మంచినీళ్ళ గ్లాసులూ మెంబర్ఫో ఒక్కొక్కరు ఒక్కొక్కఐటమ్ చేసితెచ్చారుట.

బాదంహల్వా గుమ్మడికుఖ్కల మురబ్బా ఫోర్క్‌తోతీసి వడ్డించుకోవాలి దగ్గర్లోమనుషులుండి చూపిస్తారు ఐస్‌వాటర్ బీడాల పళ్లెం.

భోజనం చాలా రుచిగావున్నది.

మళ్లా పదినిమిషాలు విశ్రాంతి.

ప్రొజక్టర్ స్క్రీన్ తయారౌతున్నాది ఫిల్మ్‌చూడాలను కున్నావాళ్లు మూతులద్దుకుంటూ సోఫాల్లోకూచుంటున్నారు. కొంతమంది వెళ్ళిపోతున్నారు. బైటికివచ్చి తమకార్లు చూసు కుంటున్నారు యెక్కుతున్నారు.

రమణనిలబడి ఆకాశంవంక చూశాడు. సప్తర్షిమండలం కంటబడింది అరుంధతీ నక్షత్రం కనబడుతుందేమోనని నిదా నంగాచూస్తున్నాడు క్లబ్‌వంక చూస్తే నక్షత్రాలల్లేనే మిల మిల మెరుస్తూ వన్నెవన్నె చీరలు. రకరకాల సూట్లు, ఫాషన్సు ఇంకా అనేకరకాల డ్రెస్సులు అలంకారాలు కనిపించాయి. కారునానుకు నిలబడి అరంజోతి కంటబడుతుందేమో కారులో యెక్కించుకెళ్దామని వేచిచూస్తున్నాడు రమణ.

•)•(•